

ఐటీ ఉద్యోగులతో దాస్యం వినయ్ భాస్కర్

## నగరాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

### చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

హనుమకొండ, నవంబర్ 11 : ప్రతి నగరాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దడమే బీఆర్ఎస్ లక్ష్యమని పశ్చిమ అభ్యర్థి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. దీపావళి పురస్కరించుకొని శనివారం నయీంనగర్‌లోని సాఫ్ట్‌పాత్ సాఫ్ట్‌వేర్ కంపెనీలో శనివారం రాత్రి జరిగిన ఉత్సవాలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ ఐటీ ఉద్యోగాల కల్పనలో తెలంగాణ రాష్ట్రమే టాప్‌లో ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం హైదరాబాద్‌కే పరిమితమైన ఐటీ రంగం స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో మంత్రి కేటీఆర్ కృషితో ద్వితీయ శ్రేణి నగరాలకు శరవేగంగా విస్తరిస్తున్నదన్నారు. హనుమకొండ యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ఐటీ పీఠంపై హనుమకొండ నగరం ఉందన్నారు. కాగా, సొంత ఊళ్లకు అందుబాటులో ఐటీ కంపెనీలను తీసుకొచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ కారు గుర్తుకే ఓటు వేసి బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు కృషి చేస్తామని ఐటీ ఉద్యోగులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ‘దాస్యంను భారీ మెజార్టీతో గెలిపించుకుందాం’

కాజీపేట, నవంబర్ 11 : చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌ను అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుందామని బీఆర్ఎస్వీ కేయూ అధ్యక్షుడు బైరపాక ప్రశాంత్ అన్నారు. కాజీపేట 61వ డివిజన్‌లో స్థానిక బీఆర్ఎస్వీ నూతన కమిటీని శనివారం సాయంత్రం ఎన్నుకున్నారు. ముఖ్య అతిథిగా బైరపాక ప్రశాంత్ పాల్గొని అధ్యక్షుడిగా బుర్ర పృథ్వీ కల్యాణ్‌తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మాల కుమ్మరి పరశురాములు, పస్తం అనిల్, పిట్టల కల్యాణ్ పాల్గొన్నారు.



బీఆర్ఎస్‌లోనే ఉంటామని ప్రతిజ్ఞ చేస్తున్న కార్పొరేటర్లు, మాజీలు

## బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటాం..

### ప్రతిజ్ఞ చేసిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటామని, ఇతర పార్టీల్లో చేరమని కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు ప్రతిజ్ఞ చేశారు. శనివారం హనుమకొండలో జరిగిన సమావేశంలో వారు ఈ నిర్ణయం తీసుకున్నారు. కార్యక్రమంలో 7వ డివిజన్ కార్పొరేటర్ వేముల శ్రీనివాస్, 50వ డివిజన్ కార్పొరేటర్ నెక్కొండ కిషన్, 8వ డివిజన్ ఇన్‌చార్జి నలుబోలు సతీశ్, మాజీ కార్పొరేటర్లు ఏలిమి సతీశ్, కానుగంటి శేఖర్, మేకల బాబురావు, దండమల్ల వేణు, రేషన్ డీలర్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల రమేశ్‌బాబు(బిందాస్), శ్రీకర్, నేపాల్‌రెడ్డి, రోహిత్‌సింగ్, బాబు క్యాంపు సాంబయ్య, సత్యనారాయణరెడ్డి, మైనార్టీ నాయకులు బియాబానీతోపాటు సుమారు 60 మంది పాల్గొన్నారు.

## ‘ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చవద్దు’



నిరసన తెలుపుతున్న బెస్త సంఘం నాయకులు

హనుమకొండ, నవంబర్ 11 : ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చవద్దంటూ తెలంగాణ ప్రదేశ్ గంగపుత్ర (బెస్త) సంఘం ఉమ్మడి వరంగల్ నాయకులు, బీసీ ఏ కులాల ఐక్యవేదిక సభ్యులు శనివారం బాలసముద్రంలోని ఏకశిల పార్కులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి సభలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి బీసీ డిక్లరేషన్‌లో భాగంగా బీసీ డీ గ్రూప్‌లో ఉన్న ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చుతామని ప్రకటించడం సరికాదన్నారు. బీసీ ఏలో ఉన్న సంచార జాతులు ఇప్పుడిపుడే విద్యాభ్యాసం చేస్తున్నారని, పదుల సంఖ్యలో మాత్రమే చిన్నచిన్న ఉద్యోగాలు చేస్తున్నారన్నారు. ముదిరాజ్‌లకు రాజకీయంగా ప్రభుత్వాలను ప్రభావితం చేసే శక్తి ఉందన్నారు. అలాంటి వారిని బీసీ ఏలో కలిపితే ప్రస్తుతం ఉన్న 66 కులాల వారు విద్య, ఉద్యోగాల్లో ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు, స్టేట్ జనరల్ సెక్రటరీ పాక ఓంప్రకాశ్, గుంటి కొమురెల్లి, జీ రవీందర్, ఎం క్రాంతి కుమార్, కే సత్యనారాయణ, ఎం సూరయ్య, ఏ కొమురయ్య, కే వేదప్రకాశ్, సదానందం పాల్గొన్నారు.

# ఉద్యమకారుడికి, ద్రోహి మధ్య పోటీ

- కరోనా సమయంలో సేవలు చేశా
- పశ్చిమ ప్రజలు నన్ను గెలిపిస్తారు
- చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్

కాజీపేట, నవంబర్ 11: ఉద్యమకారుడికి, ఉద్యమకారులపై లాఠీచార్జీ, తుపాకీ గుండ్ల వర్షం కురిపించిన వారి మధ్య అసెంబ్లీ ఎన్నికల పోటీలు జరుగుతున్నాయని చీఫ్ విప్, బీఆర్ఎస్ అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేటలోని పార్టీ కార్యాలయంలో శనివారం సాయంత్రం విలేకరులతో ఆయన మా ట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఆ పార్టీల కార్యకర్తలను విస్మరించడంతో వారంతా రాజీనామాలు చేసి స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పాలకులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పేద ప్రజల నోర్లు కొట్టి వారి స్వార్థానికి ఉపయోగించుకున్నారన్నారు. దీపావళి తర్వాత కాంగ్రెస్, బీజేపీలో భారీ ప్రకంపనలు జరుగుతాయన్నారు. కరోనా సమయంలో పశ్చిమ ప్రజలకు అండగా నిలిచి, సేవలు అందించానన్నారు. నియోజక వర్గంలో ప్రజలు చూపుతున్న ఆదరణతో అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమన్నారు. డిసెంబర్ 3న విజయోత్సవ ర్యాలీని జరుపుకుందామన్నారు.



బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలను ఆహ్వానిస్తున్న వినయ్‌భాస్కర్

**కార్యకర్తలను కాపాడుకుంటా**

వివిధ పార్టీల నుంచి బీఆర్ఎస్‌లో చేరిన కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కాజీపేటలో పార్టీ కార్యాలయంలో 47, 62 డివిజన్లకు చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు దుప్పటి రఘు, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు జ్యోతి, టీడీపీ సీనియర్ నాయకుడు చిలువేరు మహేష్ ఆధ్వర్యంలో జాగృతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దాస్యం విజయ్ భాస్కర్ అధ్యక్షతన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి వినయ్‌భాస్కర్ పార్టీ కండవా కప్పి స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలను సీనియర్లు సమన్వయం చేసుకుంటూ కలిసిమెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు సంకు నర్సింగరావు, ఎలకంటి రాములు, బీఆర్ఎస్ నాయకులు జనార్దన్ గౌడ్, నార్లగిరి రమేశ్, సుంచు కృష్ణ, పులి రజినీకాంత్, కాటాపురం రాజు, పాలగుడుల శివకుమార్, దువ్వ కనకరాజు, బెదరికోట రంజిత్, అఫ్జల్, గబ్బెట శ్రీనివాస్, మిట్టపల్లి రవీందర్, తేలు సారంగపాణి, మర్యాల కృష్ణ, సిరిల్ లారెన్స్, వినయ్, గోల్కొండ రాంబాబు, పాము రాజేశ్, పోతుల సాంబయ్య, శంకర్, బండి రాంచందర్, బొట్టు రాజు, సోనీ, సయ్యద్ సర్వర్, మహిమూద్, రంజిత్, బైరి ప్రభాకర్ పాల్గొన్నారు.



కాజీపేట : ప్రశాంత్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న ద్యాసం రేవతీ భాస్కర్, తదితరులు



గిర్మాజీపేట : ఇంటింటా ప్రచారం చేస్తున్న డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు సదాంత్

## బీఆర్ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

కాజీపేట/గిర్మాజీపేట, నవంబర్ 11 : దాస్యం వినయ్‌భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాజీపేట 61వ డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్‌లో శనివారం సాయంత్రం దాస్యం రేవతీ భాస్కర్ బీఆర్ఎస్ మహిళా నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే నగరం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. వినయ్‌భాస్కర్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. అలాగే, గ్రేటర్ 29వ డివిజన్‌లో చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్ గెలుపు కోసం బీఆర్ఎస్ అధ్యక్షుడు కొడకండ్ల సదాంత్ ఆధ్వర్యంలో జోరుగా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటు వేసి దాస్యం వినయ్‌భాస్కర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఇజ్జగిరి భీమరాజు, గొర్రె కుమార్, మంద చంటి, మైదం కరుణాకర్, గొర్రె అరుణ్, శివాజీ, వరుణ్, ఆనంద్, రిషిక తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసోత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 11 : వేయిస్తంభాల దేవాలయంలో ఈ నెల 14 నుంచి డిసెంబర్ 12 వరకు కార్తీక మాసోత్సవాలు నిర్వహించనున్నట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. ఈ మేరకు ఆలయంలో శనివారం కరపత్రాలను ఆవిష్కరించారు. కాగా, శనిత్రయోదశి మాసశివరాత్రి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఈవో కే వెంకటయ్య, అర్చకులు గంగు మణికంఠశర్మ, ప్రణవ్, సందీప్‌శర్మ పాల్గొన్నారు.

## మౌలానా ఆజాద్ జయంతి

హనుమకొండ, నవంబర్ 11 : బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శనివారం మౌలానా అబుల్ కలాం అజాద్ జయంతిని నిర్వహించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా బీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు ఎండీ నయీమొద్దీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహ్మద్ ఖాసీం, మహ్మద్ ఇస్మాయిల్, డాక్టర్ అక్బర్ షేక్, మహ్మద్ ఫజిల్, తస్లీమ్, మహ్మద్ అబీబ్, అఫ్జల్, యాసిన్, ఖాజా,హుస్సేన్, అంకుషావలి పాల్గొన్నారు.

# దాస్యానికి పలు సంఘాల సంపూర్ణ మద్దతు

హనుమకొండ సిటీ, నవంబర్ 11 : బీఆర్ఎస్ పార్టీ పశ్చిమ నియోజకవర్గం అభ్యర్థి దాస్యం వినయ్‌భాస్కర్‌కు నగరంలోని పలు సంఘాలు సంపూర్ణ మద్దతును తెలిపాయి. ఇందులో భాగంగా గ్రేటర్ 4వ డివిజన్ మున్నూరుకాపు కులస్తులు, పరపతి సంఘాల సభ్యులు మద్దతు తెలుపుతూ తీర్మానం చేశారు. ఈ మేరకు యాదవనగర్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ముఖ్యఅతిథిగా చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ హాజరు కాగా, ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ మున్నూరుకాపుల కమ్యూనిటీ హాల్ కోసం రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కటకం పెంటయ్య, కోఆర్డినేటర్ కనుకుంట్ల రవికుమార్, డివిజన్ పరపతి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పెళ్లి రాజ్ కుమార్, తోట రమేశ్, కార్పొరేటర్ అశోక్, మాజీ కార్పొరేటర్ మాడిశెట్టి శివశంకర్, నల్లెల సోమేశ్వర్, పెరుకారి శ్రీధర్, తుల సునీల్, తోట వీరస్వామి, కొసనం రమేశ్, శ్రీధర్ పాల్గొన్నారు.



హనుమకొండ : వినయ్ భాస్కర్‌కు రూ.10 వేలు అందజేస్తున్న ఫోర్ వీలర్స్ మెకానిక్స్, వెహికిల్ వీల్ అలైన్మెంట్ అసోసియేషన్ నాయకులు

**ఫోర్ వీలర్స్ మెకానిక్స్, వీల్ అలైన్మెంట్ అసోసియేషన్ మద్దతు**

హనుమకొండ : కార్మిక పక్షపాతి వినయ్‌భాస్కర్ అని హనుమకొండ ఫోర్ వీలర్స్ మెకానిక్స్, వెహికిల్ వీల్ అలైన్మెంట్ అసోసియేషన్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్‌కు వారు తమ పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ మేరకు బాలసముద్రంలో అసోసియేషన్ ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో దాస్యం వినయ్ భాస్కర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామని హామీ ఇచ్చారు. అలాగే, కార్మికుల తరపున చందాలు వేసుకుని ఎన్నికల ఖర్చు కోసం వినయ్ భాస్కర్‌కు రూ.10వేలు అందజేశారు. కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవరెడ్డి, పులి రజినీకాంత్ పాల్గొన్నారు.

**51వ డివిజన్ ముస్లింల మద్దతు**

దాస్యం వినయ్ భాస్కర్‌కు నగరంలోని 51వ డివిజన్ చోటీ మసీదు ముస్లింలు మద్దతు తెలిపారు. వినయ్ భాస్కర్ నాయకత్వంలో తాము చాలా సంతోషంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్ రావు, ఎండీ ఫిరోజ్, మక్సూద్ ఖాన్, ఖలీమ్‌ఖాన్, మన్సూర్ ఖాన్, ఖాజా సయీద్, ఆర్గనైజర్స్ ఫెరోజ్ పాల్గొన్నారు.

**గృహ నిర్మాణ కార్మికుల మద్దతు**

న్యూశాయంపేట : వినయ్‌భాస్కర్‌ను గెలిపించాలని కార్పొరేటర్ దాస్యం అభినవ్‌భాస్కర్ కోరారు. 49వ డివిజన్‌లో హనుమకొండ పీవోపీ ఫాల్స్ సీలింగ్ అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్పొరేటర్ ఏనుగుల మానసారాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు బీఆర్ఎస్‌కు మద్దతు తెలిపారు. అధ్యక్షుడు హెంరాజ్, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, బీఎన్ఆర్‌కే గౌరవ అధ్యక్షుడు ఎంజాల మల్లేశం, నాయకులు నాయిని రవి, కేశోజు ప్రణయ్, దయాప్రసాద్, ప్రదీప్ పాల్గొన్నారు.